# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 9 అక్టోబర్ 2024

సంపుటి: 14, సంచిక: 188, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి మోడీ అభినందనలు

**ఈ ఫలితాలు బీజేపీకి ప్రత్యేకం**

**హర్యానా ప్రజలు.. కార్యకర్తల కృషి అమోఘం**



న్యూఢిల్లీ అక్టోబర్ 8(నిఘా న్యూస్): హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఇచ్చినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. మంగళవారం ..మిగతా 2లో

## తహశీల్దార్ ఇక్బాల్‌పై దాడి

**తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ ఖండన**



హైదరాబాద్ అక్టోబర్ 8 (నిఘా న్యూస్): వరంగల్ అర్బన్ తహశీల్దార్ ఇక్బాల్‌పై దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేష్ (టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ ..మిగతా 2లో

## హర్యానా గడ్డపై బీజేపీ జెండా

**హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి**

**90 స్థానాల్లో 48 సీట్లలో బిజెపి విజయం**

**మరోమారు విపక్ష పాత్రకు పరిమితమైన కాంగ్రెస్**



చండీఘర్ అక్టోబర్ 8(నిఘా న్యూస్): హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ ..మిగతా 2లో


## కాశ్మీర్ ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా

**నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42 సీట్లు..కాంగ్రెస్‌కు 6.. బీజేపీ 29 సీట్లతో ప్రతిపక్ష పాత్రకు పరిమితం**



శ్రీనగర్ అక్టోబర్ 8(నిఘా న్యూస్): జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో ..మిగతా 2లో

## సెయిల్‌లో... విశాఖ ఉక్కు విలీనం!




**కేంద్రమంత్రి కుమారస్వామితో చంద్రబాబు చర్చలు**

- రాష్ట్రంలో 75 వేల కోట్ల రైల్వే పనులు
- మేం వచ్చాక విశాఖ రైల్వే జోన్‌కు భూమి కేటాయించాం
- త్వరలో పోలవరం డయాఫ్రం వాల్ పనులు
- డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్ల నిర్మాణం
- ఐటీ లిటరసీ, డిజిటల్ హబ్ ఏర్పాటుకు విజ్ఞప్తి
- 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ పై ప్రధానికి వివరణ
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి

**గడిచిన ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం, కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని వైనం**

**అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు ఇప్పించాలని విజ్ఞప్తి**



న్యూఢిల్లీ అక్టోబర్ 8(నిఘా న్యూస్): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గడిచిన ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించానన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా. పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు వచ్చేలా చూడాలని కోరాం అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రధానిని కోరాను. కేంద్రం నుంచి రావాల్సిన గ్యాస్ రాయితీ గురించి వివరించాను. డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్లు, ఇతర నిర్మాణాలు ప్రారంభమవుతాయి. విశాఖ రైల్వే జోన్ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. విశాఖ రైల్వే జోన్‌కు భూమి ఇవ్వలేక ఐదేళ్లు కాలయాపన చేశారు. మేం వచ్చాక విశాఖ రైల్వే జోన్‌కు భూమి కేటాయించాం. విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తారు. రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఫోర్ లైన్లు వేయాలని రైల్వే మంత్రిని కోరాను. అమరావతి నుంచి విజయవాడ రైల్వే లైను కోరాం. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ కనెక్ట్ చేయాలని కోరాం. నరసాపురం- మచిలీపట్నం, రేపల్లె-బాపట్ల లైన్లు ఇవ్వాలని కోరాం. నడికుడి- శ్రీకాళహస్తి, కోటిపల్లి-నరసాపురం మధ్య రైల్వే లైను ఇవ్వాలని కోరాం. కొన్ని రైల్వే లైన్లకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. దానిపై చర్చిస్తాం. రాష్ట్రంలో రూ.75 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయి. 2027లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం కావొచ్చు. ఐటీ లిటరసీ, ..మిగతా 2లో

## ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ వేడుక

**సీఎం చేతుల మీదుగా నేడు పట్టాల పంపిణీ**



హైదరాబాద్ అక్టోబర్ 8(నిఘా న్యూస్): ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగనుంది. డిఎస్సీ అర్హ పొందిన వారికి సీఎం రేవంత్ నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడిరచింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్‌ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది.






## రెండు రాష్ట్రాల్లోనూ ఖాతా తెరవని ఆప్

**అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం**

న్యూఢిల్లీ అక్టోబర్ 8(నిఘా న్యూస్): హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగా జమ్మూ కశ్మీర్‌లో ఇండియా కూటమి ..మిగతా 2లో



## ఆర్‌జి కర్ ఆస్పత్రిలో... 50 మంది వైద్యుల రాజీనామా

**జూనియర్ వైద్యుల దీక్షకు సీనియర్ వైద్యుల మద్దతు**

2

## రేపు ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం**

**ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు**

**అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష**



హైదరాబాద్ అక్టోబర్ 8(నిఘా న్యూస్): హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో ..మిగతా 2లో

## వినేశ్ ఫోగట్ సంచలన విజయం

**జులానా నుంచి ఆరు వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపు**



2



2

## కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మని ప్రజలు

**హర్యానాలో అందుకే తిరస్కరించారు**

**ట్విట్టర్ వేదికగా కెటిఆర్, హరీష్ స్పందన**



## మంత్రి దామోదరను చూసి సిగ్గుపడుతున్నా!

**మాదిగల ప్రయోజనాల కోసం నోరు విప్పని మంత్రి**

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ధర్నాలు**

**సుప్రీం తీర్పుకు విరుద్ధంగా నియామకాలు**

**ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండా డిఎస్సీ**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆగ్రహం**



## మంత్రి సురేఖపై చర్యలకు వినతి

**కోర్టులో నాగార్జున వాంజ్ఞూలం**

హైదరాబాద్ అక్టోబర్ 8(నిఘా న్యూస్): తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ ..మిగతా 2లో



## బతుకమ్మని ఎత్తుకున్న కలెక్టర్ ముజమ్మిల్

**ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ**

**కలెక్టరేట్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న కలెక్టర్**

**ఖమ్మం అక్టోబర్ 8(నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఏడవ రోజు మంగళవారం కలెక్టరేట్ లో కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు.కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ,పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.అదే విధంగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఇందులో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.



## భక్తజనంతో కిక్కిరిసిన తిరుమల

**తిరుమల అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** తిరుమల కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి గరుడ వాహన సేవ నేపథ్యంలో భక్తులతో కిక్కిరిశాయి. మాడ వీధుల్లోని 231 గ్యాలరీలు నిండిపోయాయి. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ, పాలు పంపిణీ చేస్తున్నారు. భక్తజనం గోవింద నామస్మరణలతో తిరుమల గిరులు మారుమోగుతున్నాయి. గరుడోత్సవంలో భాగంగా సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు శ్రీమలయప్పస్వామి మాడవీధుల్లో విహరించారు.



**వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరత్నంని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, వనం వేణు, ఆవునూరి రవి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.**

**- వరంగల్ అక్టోబర్ 8 (నిఘా న్యూస్):**

## నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి మోడీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి...

వెలువడిన హర్యానా ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లు కైవసం చేసుకుని మెజారిటీకి అవసరమైన 46 సీట్లను సునాయాసంగా దాటింది. దీంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు వెల్లవెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో హర్యానా ప్రజలకు సామాజిక మాధ్యమంలో వరుస పోస్టుల్లో మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వడం ద్వారా హర్యానా ప్రజలు మరోసారి తమ సత్తాను చాటుకున్నందుకు కృతజ్ఞతలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేసే ప్రసక్తి లేదని భరోసా ఇస్తున్నాను అని మోదీ ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో ఇంతటి ఘన విజయానికి అంకితభావంతో అవిశ్రాంతంగా కృషి చేసిన పార్టీ కార్యకర్తలందరికి ఆయన అభినందలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి ఎజెండాను కార్యకర్తలు ఇంటింటికి తీసుకువెళ్లడం కూడా పార్టీ విజయానికి ఒక కారణమని ప్రశంసించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల సరళిని హరియాణా ఎన్నికలు తారుమారు చేశాయి. ఈ ఫలితాలు భాజపాను మరోసారి అధికార పీఠమెక్కించాయి. వరసగా మూడోసారి కాషాయ పార్టీ సాధించిన విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలేయదన్నారు. హరియాణాలో సుపరిపాలన విజయం సాధించింది. అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాలు గెలిచాయి. మూడోసారి కూడా భాజపాను గెలిపించిన హరియాణా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త ఎంతో శ్రమించారు. దీని ఫలితంగానే కాషాయ పార్టీ మరోసారి నెగ్గింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా ఎలాంటి అవకాశాన్ని వదిలి పెట్టదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఫలితాలపై స్పందించిన ప్రధాని, ఎన్సీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో భాజపా పని తీరుపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తల కృషిని కొనియాడారు.

## తహశీల్దార్ ఇక్బాల్‌పై దాడి

మొదటి పేజీ తరువాయి...

జనరల్ పూల్‌సింగ్ చౌహాన్ డిమాండ్ చేశారు. విధి నిర్వాహణలో ఉన్న తహశీల్దార్‌పై దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసు చర్యలు తీసుకోవాలని కోరారు. వరంగల్ అర్బన్ మండల తహశీల్దార్ ఇక్బాల్ మంగళవారం బతుకమ్మ ఆట స్థలం పరిశీలనకు వెళ్లారు. దీనిని స్థానికంగా ఉన్న కొందరు నాయకులు పక్క దారి పట్టించి ప్రజలను రెచ్చగొట్టేలా చేశారన్నారు. ప్రజలను పక్కదారి పట్టించి దాడికి యత్నించిన వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలు జరుగకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవకు అంకితమై పని చేస్తున్న అధికారులపై ఇలాంటి సంఘటనలు జరుగడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. అధికారులపై దాడులు, దాడి యత్నాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేవారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# కాశ్మీర్ ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా

మొదటి పేజీ తరువాయి...

తమ సత్తాను చాటుకుంది. ఎన్సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం, ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండిరట్లోనూ ఆయన విజయం సాధించారు. ఎన్సీ భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలను రాబట్టలేక పోయింది. కేవలం 6 నియోజకవర్గాల్లో గెలిచింది. బీజేపీ 29 సీట్లు గెలుచుకుని జమ్మూకశ్మీర్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో బీజేపి ఇన్ని సీట్లు గెలుచుకోవడం కూడా రికార్డే. 2014లో 28 సీట్లు గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీకి ఈసారి గట్టి దెబ్బ పడిరది. కేవలం 3 సీట్లకే పరిమితమైంది. కుప్వారా, ట్రాల్, పుల్వామాలో పీడీపీ గెలిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలిచి జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. జమ్మూకశ్మీర్‌లో ఓట్ షేర్ పరంగా బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలిచినట్టు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ప్రకటించింది. 25.64 ఓటింగ్ శాతాన్ని బీజేపీ దక్కించుకోగా, జేకేఎన్సీ 23.43 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ 11.97 ఓటింగ్ షేర్ దక్కించుకోగా, జేకేపీడీపీకి 8.87 శాతం ఓటింగ్ షేర్ వచ్చింది. బారాముల్లా, గుల్‌మార్గ్, సోనావరి, కర్నాష్, ట్రెష్గావ్, లోలబ్, సోపోర్, ఉరి, బనిహాల్, గందెర్బల్, బుద్గాం, నౌషెరా, మెంథార్, పహల్గావ్, రాంబాన్, లాల్ చౌక్, హబ్బకదల్, హజ్రత్బల్, అనంత్ నాగ్ వెస్ట్, శ్రీగువ్వారా-బిజ్‌బెహర తదితర సీట్లు జేకేఎన్సీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ బండిపోర, సెంట్రల్ షా÷-టలెంగ్, దూరు, అనంతనాగ్, రాజౌరి, వాగూర-క్రీరి సీట్లలో గెలుపొందింది. బీజేపీ గెలిచిన సీట్లపై రియాసి, ఉదంపూర్ ఈస్ట్, ఉదంపూర్ వెస్ట్, చెనాని, బసోహ్లి, సాంబ, జమ్మూ ఈస్ట్ , జమ్మూవెస్ట్, నగ్రోట, కిష్త్వార్, జమ్మూ నార్త్, అక్నూర్, జస్రోటా, దోడా వెస్ట్, శ్రీ మాతా వైష్ణో దేవి తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి తమకు సీట్లు వచ్చినట్టు ఫలితాల అనంతరం ఒమర్ అబ్దుల్లా ప్రకటించుకోగా, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఎన్సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు తమ కూటమి నిరంతర పోరాటం సాగిస్తుందని చెప్పారు.

## రెండు రాష్ట్రాల్లోనూ ఖాతా తెరవని ఆప్

మొదటి పేజీ తరువాయి...

హవా కొనసాగింది. అయితే రెండు రాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్ట్రాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవక పోవడం గమనార్హం. ఇప్పటికే ఢల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కొంటోంది.

# సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనం!

మొదటి పేజీ తరువాయి...

డిజిటల్ హబ్ పెట్టాలని కేంద్రాన్ని కోరాం. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరాం. వచ్చే అవకాశం ఉంది. ఏఐ సాయంతో వచ్చే స్టార్టప్‌లను మరింత ప్రోత్సహిస్తాం. క్లౌడ్‌లో ఉన్న నాలెడ్జ్‌ను పూర్తిగా వినియోగించుకుంటాం. హైదరాబాద్- మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రోడ్డు కోసం ప్రతిపాదన ఇచ్చాం. భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే బీచ్ రోడ్డును విస్తరిస్తాం. విమానాశ్రయానికి హైవే, బీచ్‌రోడ్డు, మెట్రో ద్వారా రాకపోకలు సాగించే విధంగా అభివృద్ధి చేస్తాం. సివిల్ ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేసే యోచన ఉంది. హైదరాబాద్ నుంచి మచిలీపట్నంకు ఎక్స్‌ప్రెస్ రోడ్డు ప్రతిపాదించాం. కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారని చంద్రబాబు వివరించారు. గిరిజన వర్సిటీని సాలూరులోనే కొనసాగిస్తామని చంద్రబాబు అన్నారు. దానిని మార్చే ఉద్దేశం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి కేంద్ర మంత్రి కుమారస్వామితో మాట్లాడానని, సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని కోరానని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమన్న సంగతిని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# మంత్రి దామోదరను చూసి సిగ్గుపడుతున్నా!

**హైదరాబాద్ అక్టోబర్ 8(నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిరసనలకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మందకృష్ణ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి, ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టరేట్ల వరకు ర్యాలీలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలి. హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ నుంచి బషీర్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు. రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసిందని మందకృష్ణ ధ్వజమెత్తారు. మాదిగలకు సీట్లు తగ్గడానికి కూడా రేవంత్ రెడ్డినే కారణం అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. అసెంబ్లీలో ప్రకటించిన మాదిరిగా రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. వివేక్, వినోద్ ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా, వంశికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ మారి వచ్చిన వివేక్ కుటుంబంలో రెండు సీట్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి వాళ్లతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. కడియం శ్రీహరిని తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డే చెప్పారని, సిట్టింగ్ ఎంపీ అయిన పసునూరు దయాకర్‌కు టికెట్ రాకుండా అడ్డుకున్నారని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని విరుచుకుపడ్డారు. ఎస్సీ వర్గీకరణ జరగకుండా ఎలాంటి నియామకాలు జరపవద్దని కోరామన్నారు. వర్గీకరణ లేకుండానే రేపు 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వబోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోల్పోకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నారన్నారు. మాల సామాజికవర్గానికి చెందిన మల్లిఖార్జున్ ఖర్గే, కొప్పుల రాజు ఆగ్రహానికి గురై పదవి కోల్పోవాలా అని రేవంత్ రెడ్డి మాదిగ ఎమ్మెల్యేలతో అన్నారని అవసరమైతే త్వరలో ఆ ఎమ్మెల్యేల పేర్లు బయట పెడుతానని అన్నారు. రేవంత్ రెడ్డి మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్‌ను చూసి గర్వపడుతున్నానని, దామోదర్ రాజనర్సింహను చూసి సిగ్గుపడుతున్నా అని అన్నారు. బీసీ సమావేశాలకు హాజరై కులగణన జరిగే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని పొన్నం ప్రభాకర్ గట్టిగా చెబుతున్నారన్నారు. బీసీల ప్రయోజనాల కోసం పొన్నం ప్రభాకర్ ధైర్యంగా మాట్లాడుతున్నారని చెప్పారు. మాదిగ కోటాలో మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ మాదిగల ప్రయోజనాల కోసం మాట్లాడటం లేదని మండిపడ్డారు. జాతి ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని, లేకపోతే బయటకు రా దామోదర రాజనర్సింహ అంటూ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

## మంత్రి సురేఖపై చర్యలకు వినతి

మొదటి పేజీ తరువాయి...

అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత,వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## ఆర్‌జి కర్ ఆస్పత్రిలో... 50 మంది వైద్యుల రాజీనామా

**జూనియర్ వైద్యుల దీక్షకు సీనియర్ వైద్యుల మద్దతు**

**కోల్‌కతా అక్టోబర్ 8(నిఘా న్యూస్):** కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలువురు వైద్యులు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఆందోళనల్లో భాగంగా వారు ఈ సాయంత్రం ప్రదర్శన నిర్వహించనున్నారు.

## రేపు ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి...

అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశ మున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడిరగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడిరగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల్లోనూ ఖాతా తెరవని ఆప్

**అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం**

**న్యూఢిల్లీ అక్టోబర్ 8(నిఘా న్యూస్):** హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగా జమ్మూ కశ్మీర్‌లో ఇండియా కూటమి హవా కొనసాగిస్తోంది. అయితే రెండు రాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్ట్రాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవక పోవడం గమనార్హం. ఇప్పటికే ఢల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కొంటోంది.

## వినేశ్ ఫోగట్ సంచలన విజయం

**జులానా నుంచి ఆరు వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపు**



**చండీఘడ్ అక్టోబర్ 8(నిఘా న్యూస్):** హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ఆశలు సఫలం కాకపోయినా అందరి దృష్టిని ఆకర్షించిన జులానా సీటులో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫోగట్ ఘన విజయం సాధించారు. మొత్తం 15 రౌండ్లలో వినేశ్ ఫోగట్ 4వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో గెలుపొందారు. ఈ విజయంతో మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ ఎమ్మెల్యే అయ్యారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఆధిక్యం కనబర్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఫోగట్, ఈవీఎం ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్‌లో ముందంజలో దూసుకు పోయారు. ఆ తరువాత రౌండ్లలో స్వల్పంగా వెనకపడ్డారు. హర్యానాలో ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటినుంచి బీజేపీపై ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారనే ప్రచారం జరిగింది. రైతు ఉద్యమాలు కమలం పార్టీని దెబ్బతీస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడ్డారు. పారిస్ ఒలింపిక్స్ తర్వాత వినేశ్ ఫోగట్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. బరువు ఎక్కువుగా ఉన్నారనే కారణంగా ఆమె ÷నైల్స్‌లో పాల్గొనలేక పోయారు. దీంతో పతకం లేకుండానే ఒలింపిక్స్ నుంచి వెనుదిరగాల్సి వచ్చింది. ఒలింపిక్స్ తర్వాత ఆమె పేరు ఎక్కువ ప్రచారంలోకి వచ్చింది. అంతకుముందు రెజ్లర్ల ఉద్యమంలో ఫోగట్ కీలకపాత్ర పోషించారు. కొన్నేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆమె విమర్శలు చేస్తూ వస్తున్నారు. రైతు చట్టాల విషయంలోనూ, రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఘటనలోనూ కేంద్రప్రభుత్వ వైఖరిని ఆమె తప్పుపడుతూ వచ్చారు. హర్యానా ఎన్నికల వేళ ఫోగట్ కాంగ్రెస్‌లో చేరాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. అప్పటినుంచి ఆమెను బీజేపీ సైతం టార్గెట్ చేసింది. హర్యానాలో కాంగ్రెస్ వేవ్ ఉందని, మరోవైపు ఫోగట్ హర్యానా బిడ్డ కావడంతో ఆమెపై సానుభూతి ఉందనే ప్రచారం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ కనిపించనప్పటికీ జులనాలో మాత్రం ఫోగట్ విజయం సాధించారు. తన ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి యోగేష్ కుమార్‌పై 6 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

## హర్యానా గడ్డపై బీజేపీ జెండా

మొదటి పేజీ తరువాయి...

మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్‌లోనే నిలిచిపోయింది. 37 స్థానాలకే పరిమితమై మరోసారి అధికారానికి కాంగ్రెస్ దూరమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌కు (46 స్థానాలు) 9 సీట్ల దూరంలో ఆగిపోయిన కాంగ్రెస్ హర్యానాలో మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ ఘోర పరాజయం పాల్కెంది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాల్కె కనీసం ఖాతా కూడా తెరవలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో రెండు రాష్ట్రాల్లో జమ్మూ కాశ్మీర్, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్లో జరగగా హర్యానాలో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ జమ్మూ కాశ్మీర్ లోనూ గతానికంటే మెరుగైన ఫలితాలు రాబట్టింది.

## కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మని ప్రజలు

**హైదరాబాద్ అక్టోబర్ 8(నిఘా న్యూస్):** కాంగ్రెస్ అమలుకాని వాగ్దానాలను ప్రజలు గమనించారని అందుకే హర్యానాలో ఓడిరచారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు అన్నారు. హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయన్నారు. 2029లో భాజపా, కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయని తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారంటీలు అబద్ధమని హరియాణా ప్రజలు విశ్వసించారని కేటీఆర్ పేర్కొన్నారు. హర్యానా ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చి చెబుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడిరదని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఫలితాలు చూసిన తర్వాత అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కశ్మీర్‌లో బీజేపీని విశ్వసించలేదు. హర్యానాలో కాంగ్రెస్‌ను విశ్వసించలేదు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉన్నదనేది సుస్పష్టం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్ సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

*-కుత్బుల్లాపూర్, 8 అక్టోబర్ (నిఘా న్యూస్):*

## స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు




**కారేపల్లి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** కారేపల్లిలో ఎస్సీ స్మశానవాటికలో ముళ్ళ పొదలతో పెరిగి దహన కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు దారి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, కారేపల్లి రామ డైరీ ఫాం యాజమాని గుగులోత్ రవి నాయక్ అలియాస్(బెల్ రవి) దృష్టికి తీసుకెళ్లడంతో జెసిపి ఏర్పాటు చేసి స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులకు సహకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొగర శ్రీను,చెవుల చందు,గజ్జల శ్రీను,చెవుల శ్రీను,సోమందుల్ రాములు,వెంకన్న, టీ రాజా, బద్దెవీరభద్రమ్,చెన్నయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో రహదారులకు మరమ్మతులు



**కారేపల్లి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** కారేపల్లి గ్రామానికి చెందిన బీసీ కాలనీలోని వీధులు వర్షాలకి పాక్షికంగా దెబ్బతిని ద్విచక్ర వాహనాలు వెళ్లడం ఇబ్బందికరంగా మారింది. జిల్లా నాయకులైన మేదరి టోనీ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆదేశాలు ఇవ్వడంతో రాత్రికి రాత్రే సొంత పూచితో టిప్పర్ మరం తెప్పించి ఇబ్బందికరంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయించి స్థానిక వాసుల కష్టాలను తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి హనీఫ్ ఆదర్ల రాములు ఎస్ కే షఫీ తదితరులు పాల్గొన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ రాత్రి సమయంలో కూడా దగ్గర ఉండి రోడ్లను చదును చేయించిన మేదరి టోనీకి కాలనీ వాసులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. -

## పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా హనిఫ్ అహ్మద్



**భువనగిరి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** హైదరాబాదులో రెండు రోజులపాటు జరిగిన ప్రోగ్రెసివ్ రికగ్నైసేడ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో 2024 -2026 సంవత్సరములకు రాష్ట్ర సంఘం ఎన్నికల్లో వలిగొండలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న హనిఫ్ అహ్మద్ పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ (టీ ఎస్)అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పింగళి గోపాల్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, మధుసూదన్, మండల అధ్యక్షులు కార్యదర్శులు పసుల విజయానంద్, సోముల నాయక్, అమీజ్ హమ్మద్, ఇతర సీనియర్ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్యనికి అత్యంత ప్రాధాన్యత

### ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి




**నాగారం, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం డోర్ టు డోర్ చెత్త సేకరించే వారితో (సాట్ ఆటోల వారితో) మున్సిపల్ జవాన్లతో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ నాగమణి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులలో ఇంటింటి చెత్త సేకరణలో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా చెత్తను సేకరించాలని కానీ ఎవరూ ఎక్కువ డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేయకూడదని సూచించారు. మున్సిపల్ జవాన్లకి వార్డులలో ఎక్కడ కూడా చెత్త లేకుండా శుభ్రం ఉండేటట్టు చూడాలని మరి ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు, బుచ్చిరెడ్డి, వరదరాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్, అప్పారావు, రాజశేఖర్,



భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి చెర్క జగన్నాధంకు సిపిఎం నివాళులు

**వలిగొండ, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్క జగన్నాధం ఆశయాలను సాదించేందుకు నిరంతరం కృషి చేస్తూ ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవుదామని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. మంగళవారం చెర్క జగన్నాథం 27వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ చెర్క జగన్నాథం చిన్నతనంలోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై యువజన సంఘం నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి సిపిఎం పార్టీ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ గ్రామ సర్పంచ్ గా ఎదుగడాన్ని చూసి ఓర్చుకొని స్వార్థపర శక్తులు అభివృద్ధి వ్యతిరేకులు నక్సలైట్లతో చేతులు కలిపి వలిగొండ మండల కేంద్రంలో మధ్యాహ్నం పూట దారుణంగా హత్య చేయించారని అన్నారు. జగన్నాధాన్ని చంపినంత మాత్రాన సిపిఎం వెనక్కి పోలేదని మరింత ముందుకు పోతూ ప్రజలకు అంటిపెట్టుకొని గ్రామ సర్పంచ్ గా 15 సంవత్సరాలుగా సర్పంచ్ పదవిని గెలుస్తూ వస్తుందని జగన్నాథం ఆశయాల కోసం మరింత ముందుకు సాగుదామని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు



కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి, కవిడే సురేష్, వాకిటి వెంకటరెడ్డి, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు వేముల లక్ష్మయ్య,రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, రాపోతు వెంకులు,కొమ్ము స్వామి, పబ్బు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి మండపాలను దర్శించిన ఎమ్మెల్యే

**చిలుకానగర్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని పలు అమ్మవారి మండపాలను ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి , చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిల్కానగర్ గుట్ట పైన జీవన్, హనీష్, సీతారామ కాలనీలో గుడురు రమేష్ గౌడ్, పల్లె రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, పిట్టల నరేష్, మాస శేఖర్, కోళ్ల రవికుమార్ గౌడ్, రవీందర్ గౌడ్, రామాంజనేయులు, అంజిరెడ్డి, అలిబిలి మహేందర్, సకినాల ప్రసాద్, ఎండి షఫీ ఎండి హనీఫ్ అక్షయ్, వినోద్ శ్రీనివాస్



తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పనులను పరిశీలించిన రాజ్యలక్ష్మి

**మల్కాజిగిరి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధి కాకతీయ నగర్ మెయిన్ రోడ్డు 70 లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మంగళ వారం పరిశీలించారు. పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేసి కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్, సిబ్బందికి చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వినాయక్ నగర్ డివిజన్ లో దశలవారీగా అన్ని సిసి రోడ్లు పూర్తి చేయిస్తామన్నారు. ప్రతి కాలనీ, ప్రతి బస్తీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో డివిజన్ అన్ని రంగాల్లో ఆదర్శంగా చూపడమే లక్ష్యం అని ఈ సందర్భంగా కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏ ఈ సత్య లక్ష్మి క్వాలిటి కంట్రోల్ డీఈ రాజ్యలక్ష్మీ, వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్ వెంకటేష్, బిజెపి డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్,



సాయి సురేష్, జగదీష్ చారీ, సోమనాథ్ చారి వెంకటేష్, రమేష్ బస్తి ప్రజలు ప్రభాకర, ఆనంద్ పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీ 3డీ భవనం ప్రారంభం

### తెలంగాణకు చెందిన సింప్లిఫోర్జ్, ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యం

**హైదరాబాద్ అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** మధ్యప్రదేశ్‌లోని మోరార్ కంటోన్మెంట్‌లో జవాన్ల కోసం నిర్మించిన మొదటి 3డి ప్రింటెడ్ భవనాన్ని తెలంగాణకు చెందిన సింప్లిఫోర్జ్, ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యంతో భారత సైన్యం ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు సింప్లిఫోర్జ్, ఐఐటీ ప్రతినిధులు నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సైనిక నిర్మాణాలలో నూతన ఆవిష్కరణలకు రూపొందించిన ప్రణాళికల్లో భాగంగా మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్(ఎంఈఎస్), తెలంగాణకు చెందిన సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) హైదరాబాద్ భాగస్వామ్యంతో చేపట్టిన ఈ వినూత్న ప్రాజెక్ట్, సైనిక మౌలిక సదుపాయాలలో ఒక పెద్ద ముందడుగును సూచిస్తుందన్నారు. 'ఇయర్ ఆఫ్



టెక్నాలజీ అబ్జార్ప్షన్-24'లో భాగంగా సాంకేతిక పురోగతికి సైన్యం యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తూ, షాబాజ్ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ కేటీజీ కృష్ణన్ ఈ బ్యారక్‌ను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా అధునాతన నిర్మాణ పద్ధతులను ఉపయోగించడం ద్వారా, జవాన్లకు నాణ్యమైన వసతి కల్పించడంతో పాటు గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యంగా పూర్తి చేశారు.

# కొత్తగూడెంలో దేవి నవరాత్రులు

### కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

**ఖమ్మం, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ఖమ్మం నగర పాలక సంస్థ అల్లీపూరం కొత్తగూడెంలో సిపిఐ కార్యాలయం ఎదుట దసరా పండుగ సందర్భంగా కొనసాగుతున్న దేవి నవరాత్రులు పురస్కరించుకుని కొత్తగూడెం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గా మాత అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఐక్యమత్యంతో కలిసిమెలిసి జీవించాలని పూజలు నిర్వహించారు. కొత్తగూడెంలో గత ఇరవై సంవత్సరాలుగా దేవి నవరాత్రులు, బతుకమ్మ, సంక్రాంతి ముగ్గుల పోటీలు, క్రికెట్, కబాడి తదితర ఆటల పోటీలు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూమా సాయిచందు, తోట నవీన్,



ఉపెందర్ అమరారపు యశ్వంత్, లక్కా రోహిత్, దంతాల శ్రీకాంత్, షేక్ మాబు, భూమా రాంమూర్తి, తుపాకుల పేరమ్మ, మాకనబోయిన పార్వతి, అమరారపు వెంకటమ్మ,లక్కా రేణుక, సీతం రమాదేవి, రామాంజం లాలమ్మ, యం. త్రివేణి, పగడాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రహోమం పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం గత 32 సంవత్సరాలుగా శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తూ దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ దుర్గా శరన్నవరాత్రోవాలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని దుర్గా ఆలయం వద్ద రుద్ర హోమంలో పాల్గొని అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివాజీ యువజన సంఘం, దుర్గా మాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు షిప్టి సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి దగ్గరే చదివి.. స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక



**మధిర, అక్టోబర్ 8(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఖమ్మం జిల్లా మధిర మండలం పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన ఆదిమూలం జ్యోతి సత్తా చాటారు.స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) ఎగ్జామ్లో 76.23 మార్కులతో 24వ ర్యాంకు సాధించారు. జ్యోతి ఉద్యోగిగా ఎంపిక కావడంతో కుటుంబీకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరక్షరాస్యులైన తల్లితండ్రులు వెంకటేష్ కమలమ్మ,దంపతులు తమ కూతురిని ప్రయోజకురాలిగా చేయాలన్న సంకల్పంతో ఉన్నత చదువులు చదివించారు.భర్త ఆదిమూలం వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో ఇంటి దగ్గరే ప్రణాళిక బద్ధంగా చదవటంతో మంచి ఫలితాన్ని సాధించగలిగింది.గృహిణిగా ఉంటూ పట్టుదల, అంకుటిత దీక్షను సడలకుండా లక్ష్యంతో ఉద్యోగం సాధించింది. జ్యోతి ఉద్యోగ సాధించటంతో ఆ కుటుంబాల మధ్య ఆనందం వెల్లి విరిసింది.

## వలిగొండలో భాజపా సభ్యత్వ నమోదు




**వలిగొండ, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్ ఇంచార్జ్ ఓబీ సి మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గణాతే, గొంగళ్ళ మహేష్, జిల్లా సభ్యత ప్రముఖ రాచకొండ కృష్ణ, దోనేటి సత్యం, జిల్లా కార్యదర్శి కూరపాటి శ్రవణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాక పుల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేశం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎలిమినేటి వెంకటేశం, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు గుండా సందీప్ తదితరలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ బి కాలనీలో ఎమ్మెల్యే పూజలు

### పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి



**మౌలాలి, అక్టోబర్ 8(నిఘా న్యూస్):** మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ శివాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకుని కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి జంపాల్ రెడ్డి, అంజయ్య, గణేశ్, నవీన్ గౌడ్, కుమార్, ప్రవీణ్, మాలికార్జున, రాజు, సంతోష్, భాను, నిసార్ అహ్మద్ గోరి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కోసం ప్లేస్ మెంట్ పోస్టర్ విడుదల



**కాప్రా, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** బీసీ వర్గాల నిరుద్యోగ యువత కోసం ప్లేస్ మెంట్ ఓరియంటెడ్ ఉచిత శిక్షణ నైపణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల శాఖ వారు ఉచిత శిక్షణ, జాబ్ ను కల్పించడం ద్వారా నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గించవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి గోవింద మని కందన్ శ్రీకర్ కుమార్ స్వామి మురళి పంతులు, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవాలను పురస్కరించుకొని హబ్సిగూడలోని వెలుగుట్ట అమ్మ వారి ఆలయంలో, బోపన్ చెరువు కట్ట మైసమ్మ దేవాలయంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి దంపతులు పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి మంగళవారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

*-హబ్సిగూడ, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):*

## మిత్రుడి కుటుంబానికి చిరు సాయం



**అడ్డగూడూర్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి చెందిన పిల్లి సతీష్ అనారోగ్యంతో గత నెల 30వ తేదీన మరణించడంతో వారి కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు. భువనగిరి గురుకుల పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి పిల్లి సతీష్ అకాల మరణంతో వారి కుటుంబానికి గురుకుల పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 26 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వారి కుటుంబానికి బాల్య మిత్రులు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పూర్వ విద్యార్థులు ఉప్పుల శాంతి కుమార్, బాలెంల అవినాష్, చిప్పలపల్లి వంశీ కుమార్, కందుకూరి దినేష్, మంగలపల్లి భూపాల్, మోత్కూర్ ప్రభుత్వ కాలేజ్ పూర్వ విద్యార్థులు సందీప్, అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా

### వరద నీటిలో కొట్టుకుపోయిన వృద్ధురాలు



**అడ్డగూడూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకి అడ్డగూడూరు మండల పరిధిలోని మనాయికుంట గ్రామానికి చెందిన బోడ ఐలమ్మ వరద నీటిలో పడి కొట్టుకొని పోయి మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు చెక్ ను అలాగే బొడ్డుగూడెం గ్రామనికి చెందిన గుండు నర్సమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ అందచేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందులు సామెల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఎవరైనా ప్రమాదవశాత్తూ చనిపోతే ఐదు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పిన విధంగానే మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో ఎవరికి ఏ ఆపద వచ్చినా మా ఇంటికి రావచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, పి ఎస్ ఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి,ఇటికల చిరంజీవి, బాలెంల సైదులు, డిప్యూటీ తాహసిల్దార్ సత్యం,పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ శ్రీశైలం, బండి మధు,గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన వీరయ్య, తరాల శ్రీశైలం ,మేడబోయిన శీను, కడారి శ్రీను, నాగరాజు,మార్త వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చెత్త డబ్బాలను వదలని దొంగలు

### బాగ్ అంబర్ పేట్ లో మూడు డస్ట్ బిన్ ల చోరీ




**అంబర్ పేట్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** దొంగలు జిహెచ్ఎంసి చెత్త డబ్బాలను ( డస్ట్ బిన్ ) సైతం వదలడం లేదు. చెత్త సేకరణ కోసం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికు లకు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లను ఇచ్చింది. బస్తీలు, కాలనీలు, రోడ్లను శుభ్రం చేసిన తర్వాత చెత్తను కార్మికులు ఈ డస్ట్ బిన్ ల ద్వారా తరలించి చెత్త రిక్షాలలో వేస్తుంటారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎంతో ఉపయోగ పడే ఈ డస్ట్ బిన్ లు చోరీకి గురవుతున్నాయి. పని అయిన తర్వాత కార్మికులు డస్ట్ బిన్ లను రోడ్డుకు ఓ పక్కన పెట్టి వెళు ంటారు. ఇదే అదనుగా గుర్తుతెలియని అగంతకులు ఈ డస్ట్ బిన్ లను మాయం చేస్తున్నారు. ఇదేవిధంగా గత కొద్దిరోజులుగా బాగ్ అంబర్ పేట్ డివిజన్ లో దాదాపు 3 డస్ట్ బిన్ లు చోరీకి గురయ్యాయి. గత నెల 17 వ తేదీ అర్ధరాత్రి గుర్తుతెలియని ఇద్దరు అగంతకులు ద్విచక్ర వాహనంపై వచ్చి మరి రెడ్ బిల్డింగ్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ప్లాస్టిక్ డస్ట్ బిన్ ను ఎత్తుకెళ్లారు. ఈ చోరీ ఘటనను సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎంతో ఉపయోగపడే డస్ట్ బిన్లు తరచు చోరీకి గురికావడం వారి పనులకు తీవ్ర ఆటంకంగా మారింది.

# నేటి నుండి సామ్ సంగ్ కార్మికుల సమ్మె

**శ్రీకాకుళం, అక్టోబరు 8 (నిఘా న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాంసంగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రం శ్రీ పెరంబదూరులో దక్షిణ కొరియాకు చెందిన సాంసంగ్ ఇండియా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో డే అండ్ నైట్ జంక్షన్ సాంసంగ్ మొబైల్స్ షాప్ వద్ద సిఐటియు శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1926 ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం సామ్సంగ్ పరిశ్రమలో పనిచేస్తున్న 1800 మంది కార్మికులు చట్టబద్ధంగా యూనియన్ ఏర్పాటు చేసుకొని సమస్యలు పరిష్కారం చేయాలని సాంసంగ్ యాజమాన్యాన్ని కోరిన పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్మికుల ఏర్పాటు చేసుకున్న యూనియన్ ని గుర్తించాలని వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని యాజమాన్యానికి కోరిన పట్టించుకోకపో వడంతో 1450 మంది కార్మికులు అనివార్యంగా అక్టోబర్-9 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు. సాంసంగ్ పరిశ్రమలో ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు టీవీలు వాషింగ్ మిషన్లు రిఫ్రిజిరేటర్లు తయారు చేసే నైపుణ్యం గల కార్మికులకు వేతనాలు పెంచాలని కార్మికుల కోరిన న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించేందుకు తక్షణమే తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ యాజమాన్యాలు కార్మిక చట్టాలు కాలరాస్తుంటే అమలు చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న శాంసంగ్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సాంసంగ్ యాజమాన్యం పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సాంసంగ్ కార్మికులు ఒంటరిగా లేరని దేశవ్యాప్తంగా కార్మికులంతా వారికి అండగా ఉన్నారని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే.సూరయ్య, అల్లు సత్యనారాయణ, పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాషరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎం.గోవర్ధనరావు, పి.వెంకటరావు, నాగార్జున అగ్రికం యూనియన్ నాయకులు అంబటి సత్యనారాయణ, లింగాల రామప్పడు, ఎం.రమణ, టి.రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం తదితరులు పాల్గొన్నారు.




# డాలర్ నోట్లతో అమ్మవారి అలంకరణ

### అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

**అంబర్ పేట్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట మహంకాళి అమ్మవారు మంగళవారం మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా డాలర్ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. నవరాత్రులు భాగంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన, హెూమాధి కార్యక్రమాలు జరిగాయి. ఈ లక్ష పుష్పార్చన కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, గడ్డం శ్రీధర్ గౌడ్, రావుల సుధాకర్, పంజాల వెంకటేష్ గౌడ్, సిహెచ్ సుధాకర్, కిషోర్ కుమార్, సందీప్ గౌడ్, పగిడి భరత్, రావుల ప్రదీప్, రాకేష్, అంజి, అనిల్ గౌడ్, కోటం రాజేందర్, శ్రీకాంత్ లు ఎంపీని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గాప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బిందె మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు. అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో దేవాలయం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఈనెల 12న..

# హరి హర క్షేత్రంలో ఉప ఆలయాల శంకుస్థాపన



**చిలుకా నగర్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా ఈనెల 12వ తేదీ శనివారం దసరా రోజున చిలుకేశ్వర దేవాలయ మూలవిరాట్ (గర్భగుడి) శంకుస్థాపన, ఉప ఆలయముల శంకుస్థాపన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ పున్నరునిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని దాదాపు 800 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు ఫోర్లులో ఆలయం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బూరుగుల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, ఆడెపు అంజయ్య, శామీర్ పేట చంద్రయ్య, ఆర్.బలరాం, పాల్వంచ విఠల్, సంఘీ స్వామి యాదవ్, బొనబోయిన కృష్ణ, గౌరయ్య, నర్సింహ్మ, శ్రీనివాస్ వాసు, మల్లేష్, చోటేమియా ఆలయ పూజారి ఉదయ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పిఆర్టియు కార్యదర్శిగా సీతారాములు

**డోర్నకల్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ ఉపాధ్యాయ సంఘం మండల పి ఆర్ టి యు అధ్యక్షుడిగా సెక్రెటరీగా గత ఎనిమిది సంవత్సరాల పాటు పదవులు బాధ్యతలు నిర్వహించి పి ఆర్ టి యు యూనియన్ కి 24 సంవత్సరాలుగా సేవా భావంతో పనిచేసే రాష్ట్ర సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన కురవి మండలం బలపాల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయుడు డోర్నకల్ వాసి వెంపటి సీతారాములు. తెలంగాణ రాష్ట్ర పిఆర్టియు ఈనెల 7 8 తేదీలలో జరిగిన 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో రాష్ట్ర శాఖ ఎన్నికల్లో 4 సార్లు జనరల్ సెక్రటరీ గా నాలుగు సార్లు ప్రెసిడెంట్ గా 24 సంవత్సరాలుగా పిఆర్టియు కి అంకిత భావం సేవలు చేసినందుకు రాష్ట్ర కార్య వర్గంలో చోటు దక్కిందని సీతారాములు తెలిపారు మంగళవారం మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతూ జిల్లా పిఆర్టియు ఉపాధ్యాయ సంఘ సభ్యులు వివిధ మండలాల సంఘ సభ్యుల సహకారంతో రాష్ట్ర సెక్రెటరీగా సహకరించిన జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షుడు బద్రి నారాయణ సెక్రెటరీ సతీష్ రెడ్డి శ్రీధర్ మండల జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



# మేడ్చల్ లో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు

**మేడ్చల్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో కె ఎల్ ఆర్ కాలనీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గొప్పు నాగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి మరో సారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మోడీ నాయకత్వం అవసరమని మరో సారి స్పష్టం చేశారని అన్నారు.ముందు ముందు దేశంలో బీజేపీ ప్రభుత్వం వుంటేనే మన దేశం ప్రపంచములో అతిపెద్ద అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ అధ్యక్షులు కొండం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు హరిబాబు రెడ్డి నర్సింగ్ రావు,వంశీధర్ రెడ్డి, సాయి, మున్సిపల్ నాయకులు గౌలికర్ మహేష్ నరేందర్, వెంకటేష్, శ్రవణ్ రాజ్ ,రఘురాం తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన అర్రూరు కాంగ్రెస్ నేతలు

### గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి



**వలిగొండ, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అర్రూరు కాంగ్రెస్ నాయకులు గ్రామంలో సిసి రోడ్లు, గ్రామ అభివృద్ధి కోసం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ కలిసి రోడ్లు, గ్రామ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమా లో మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, తుమ్మల శ్రీనివాస్, వలిగొండ మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ఆవుల స్వామి మాజీ సర్పంచ్ చెమ్మయ్య మాజీ ఎంపీటీసీ బై కానీ ముత్యాలు జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ కాంగ్రెస్ యూత్ నాయకులు ఎలిమినేటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ శిల్పారామంలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాల సందర్భంగా మంగళవారం అడపా భరణి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మోదమున, గజానన, జయలక్ష్మి, వరలక్ష్మి, కొలువై ఉన్నాడే, కంజదళాయతాక్షి, శృంగార లహరి, సరస్వతి, మనోహరి, శివాష్టకం, జతిస్వరం, అయిగినందిని, అన్నమాచార్య కీర్తన మొదలైన అంశాలను అక్షర, అఖిల, ప్రణవి, సర్వజ్ఞ, మనోజ్ఞ,హాసిని, రామాహృదయ, రోహిత, సహస్ర, వర్షిణి, కీర్తన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## పీ హెచ్ సీలో రోగులలకు పాలు పండ్లు పంపిణీ



**గోకవరం, అక్టోబర్ 8 (నిఘ న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు, గర్భిణీలకు పండ్లు, పాలు, రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాస రావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు, గర్భిణీలకు రొట్టెలు, పాలు, పండ్లను కంబాల శ్రీనివాస రావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధా విధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వనజ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి సతీష్ కు గాదరి కిషోర్ నివాళులు



**అడ్డగూడూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పిల్లి శ్రీకళ, సోదరుడి కుమారుడు పిల్లి సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తీపిరెడ్డి మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ పూలపల్లి జనార్దన్ రెడ్డి, కన్నెబోయిన ఎలేందర్,పిల్లి గంగయ్య,మంటిపల్లి లింగయ్య, కుంభం సోమయ్య, కడారి సైదులు, బోడ వెంకన్న, రాచకొండ సత్తయ్య, నిర్మల వెంకటేశ్వర్లు, లోడే యాదగిరి, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ,యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మకు కాలేరు దంపతుల పూజలు



**అంబర్ పేట్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమల నగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, నాగదేవత దేవాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, సతీమణి కాలేరు పద్మతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు అన్నదాన కార్యక్రమం పాల్గొని భక్తులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్ లు పద్మ, విజయ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తూర్పు రామచందర్ ముదిరాజ్, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై బాలాపూర్ డీఐ బదిలీ



**బాలాపూర్, అక్టోబర్ 08, (నిఘా న్యూస్):** రాచకొండ పరిధిలోని బాలాపూర్ పీఎస్ లో డీఐ గా విధులు నిర్వహిస్తున్న ఏ మధు సాధారణ బదిలీల్లో భాగంగా పదోన్నతి పొంది మంచాల పోలీస్ స్టేషన్ కు ఎస్ హెచ్ ఐ గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాపూర్ ఎస్ హెచ్ఓ భూపతి, శిబాండి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన డీఐ తన అనుభవాలను సిబ్బందితో పంచుకొన్నారు. డ్యూటీ లో భాగంగా తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## దసరా ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి



**మేడ్చల్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో బతుకమ్మ,దసరా పండుగలకు తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీ కల్పించిన సౌకర్యాలను మున్సిపల్ అధికారులు సైతం అందించాలని కోరారు. బతుకమ్మ పండుగకు లైటింగ్ సౌకర్యంతో పాటు,సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. దసరా పండుగకు సైతం గ్రామంలో జండా ఆవిష్కరణ,జమ్మిచెట్టు పూజ,రావణ దహనంకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కోలా వెంకటేష్,గ్రామస్తులు నక్క మల్లికార్జున్,జీ.శేఖర్ రెడ్డి, జీ.అనంత్ రెడ్డి,కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**ముస్తాబాద్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ పోతుగల్ గ్రామానికి చెందిన దివ్య నర్సింలుకు కాంగ్రెస్ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహకారంతో "సీఎం రిలీఫ్ ఫండ్" మంజూరు చేయించడం జరిగింది. గ్రామంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నమేని రాజు, మాజీ ఎంపీటీసీ తలారి నర్సయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, అంజయ్య,శ్రీనివాస్,హరిబాబు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా రాళ్ళగూడెం

### బడంగ్ పేటకు దక్కిన అరుదైన గౌరవమని బీజేపీ శ్రేణుల హర్షం



**బాలాపూర్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** హైదరాబాద్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా రాళ్లగూడెం రామకృష్ణారెడ్డిని బీఎస్ఎన్ఎల్ నియమించి, ఈ నామినేటెడ్ పదవిలో 13జూలై 2026 వరకు ఆర్కే కొనసాగనున్నారని బీఎస్ఎన్ఎల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సంస్థలో నామినేటెడ్ పదవి దక్కడంపై ఆయన హర్షం హర్షం వ్యక్తం చేస్తూ ఈ గౌరవం బడంగ్ పేట కార్పొరేషన్ కు దక్కినట్లు తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవిని బాధ్యతగా భావించి భవిష్యత్ లో ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా నియమితులైన రాళ్ళగూడెం ను పలువురు నాయకులు అభినందిస్తూ సత్కరించారు.

# వెలుగు గుట్టలో... ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### భక్తులకు మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**ఉప్పల్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ వెలుగు గుట్ట దేవాలయం నందు కొలువైన శ్రీ దుర్గ పరమేశ్వరీ అమ్మ వారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కోరికలను తీర్చే కొంగు బంగారమై విరాజిల్లుతూ ఉంది. దసరా నవరాత్రి ఉత్సవాలలో మంగళవారం దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం ప్రతినిత్యం లాగే చండీ హెూమము అనంతరం మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ జరిగినాయి అనంతరం దాతలచే అన్న ప్రసాద వితరణ, జగన్మాత ప్రసాదంగా భక్తులకు అందించారు. సాయంత్రం శ్రీ చక్రానికి పుష్పార్చన



తదనంతరం అమ్మ వారి ఊంజల్ సేవ తీర్థప్రసాద వితరణ విశేషంగా జరిగింది. ఈ విశేష కార్యక్రమాలకు గొరిగే మల్లేష్ కురుమ, గొరిగే రమేష్ కురుమ, రఘు కురుమ,రేవు కృష్ణ కురుమ, యాదగిరి ( ఎక్స్ కౌన్సిలర్) సత్తయ్య యాదవ్, కొల్లు ఐలయ్య కురుమ, కొండ్ర హనుమంతు కురుమ, సోము జంగయ్య కురుమ, ఐలయ్య కురుమ, మోతే నరసింహ కురుమ, బండారి మంజుల కురుమ, బార్ల కృష్ణ కురుమ,గొరిగే నాగమణి కురుమ, సోము బాలమణి కురుమ, పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజిత రెడ్డి, దేవాలయ అర్చక సిబ్బంది మరియు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. రేపు అమ్మ వారు సరస్వతీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## లీగల్ ఎయిడ్.. హెల్ప్‌లైన్ నంబర్ 15100 పోస్టరు విడుదల

**నారాయణపేట, అక్టోంబర్ 8 (నిఘా న్యూస్):** జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్ జారీ చేసిన ఆదేశాల మేరకు, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, టోల్-ఫ్రీ లీగల్ ఎయిడ్ హెల్ప్‌లైన్ 15100 నంబర్‌ను ప్రచారం చేయడానికి ఇంగ్లీష్, హిందీ తెలుగు స్థానిక భాషలలో డిస్ప్లే స్టిక్కర్సలను తయారుచేసి, బస్టాండ్‌లు బస్సులు, టాక్సీ స్టాండ్‌లు, జిల్లా మేజిస్ట్రేట్ యొక్క లేబర్ చౌక్ కార్యాలయం, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయం, తహశీల్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, పోస్టాఫీసులు, పాఠశాలలు వంటి బహిరంగ ప్రదేశాలలో, వార్డులు మొదలైన వాటితో సహా ప్రాథమిక కేసు కేంద్రాలలో, ఆసుపత్రులు, కళాశాలలు ఇతర విద్యాపరమైన మరియు లాకప్ లోపల, జైళ్లు, దిద్దుబాటు గృహాలు, నిర్బంధ కేంద్రాలు, కూరగాయల మార్కెట్లో , మొదలైన వాటిలో, ములాకాత్ / కుటుంబ సందర్శనల అరియాలతో సహా, కోర్టు గదులతో సహా కోర్టుల సముదాయాలు, కోర్టు లాకప్‌లు, ఎల్ఎస్ఐలలో ముందు





కార్యాలయా లలో ఈ డిస్ప్లే బోర్డులను సిద్ధం చేసి నారాయణపేట జిల్లా అధికార పరిధిలోని అన్ని స్థలాలలో అతికించనున్నారు. ఇట్టి టోల్ ఫ్రీ నెంబర్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### పూర్తి ఆధారాలతో...

# అవినీతి అధికారుల భరతం పట్టండి

### జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** హైదరబాద్ కొంపల్లి లో జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో వరంగల్ జిల్లా చైర్మన్ చంద్రగిరి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ గంగుల అశోక్,నాగరాజులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర చైర్మన్ బద్దిబడగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలికి తీసి న్యాయస్థానాల ద్వారా అరికట్టడం, ప్రతి నిరుపేద సామాన్యులకు న్యాయ సలహాలు సేవలు అందివ్వడం, ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు దక్కేల కృషి చేయడం, విద్య వైద్యంలో ఉన్న లోపాలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రమాణాలు మెరుగుపరచటకు కృషి చేయడం,మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడం ప్రభుత్వ ప్రజా ఆస్తులు కాపాడడం ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడడం ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి అసమర్థ అధికారులను ఆధారాలతో నిరూపించి సమాజంలో దోషులుగా





చూపడం అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం ప్రొసీజర్ తో పనిచేయాలని దిశా నిర్దేశం చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాలినేని లక్ష్మి,వరంగల్ జిల్లా కన్వీనర్ యశోద,జ్యోతి, ఇందిర, శ్రీధర్ వివిధ జిల్లాల చైర్మన్ లు,ఈసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాట శిశు ఆసుపత్రి అభివృద్ధికి కృషి





### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి సందర్శించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో, డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ దరిమీది రవిశంకర్, ఆర్ ఎం ఓ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ఎస్పీతో ఫోన్లో మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక పోలీసు బృందాన్ని కేటాయించాలని అన్నారు. దీంతో డాక్టర్లు వైద్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ఆసుపత్రిలోని వివిధ వార్డులలో సందర్శించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతోనే కాయకల్ప అవార్డు లభించిందని, డాక్టర్ల, వైద్య సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ



### మిషన్ భగీరథ డిఇఇ వై.శ్రీనివాసరావు

**మధిర, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు ఈనెల 4 నుండి ప్రారంభమైయి మంగళవారంతో ముగిశాయని శిక్షణ పొందిన 65 మందికి శిక్షణ సర్టిఫికెట్ అందించినట్లు మిషన్ భగీరథ డి.ఇ.ఇ వై.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ రైతు వేదికలో జరిగిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ,మధిర, ఎర్రిపాలెం మండలాల గ్రామాలలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చిన్న చిన్న సమస్యలు తలెత్తినప్పుడు మంచినీటి సహాయకులే మరమ్మత్తులు చేసుకునే విధంగా ఈ శిక్షణ ఎంతో తోడ్పడుతున్నట్లు చెప్పారు. నాలుగు రోజులపాటు జరిగిన ఈ శిక్షణ తరగతుల మొదటి రోజు హ్యాండ్ పంప్స్,రెండవ రోజు వాటర్ క్వాలిటీ, మూడవరోజు పైప్లైన్ డీకేజీ అరికట్టడం,నాలుగో రోజు వాటర్ పంప్ సెట్ లపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ శిక్షణ తరగతుల వల్ల చిన్నచిన్న మరమ్మత్తులు చేసుకోవటం,నీటి నాణ్యత, కరెంటు ఓల్టేజీ, సమస్యలు పరిష్కారం అవడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా చేయటానికి వీలు పడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎ.ఇ.ఇ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట్ సిపిఎల్ రోడ్ లోని తిరుమల నగర్ రేణుక ఎల్లమ్మ నాగదేవత దేవాలయంలో గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్ ను సన్మానించారు.

*-అంబర్ పేట్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):*

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



**కారేపల్లి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** సింగరేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బతుకమ్మ పాటలు కోలాటాలతో కళకళలాడింది. నిత్యం రోగులకు చికిత్స చేస్తూ మందులతో కుస్తీపడే వైద్య సిబ్బంది నేడు సరదాగా బతుకమ్మ ఆడారు. సింగరేణి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో శనివారం వైద్య సిబ్బంది బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు జరిపారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. ప్రకృతి పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగని, తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ బి.సురేష్, వైద్యులు బి. హిమబిందు, ఏఎన్ఎం లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి

### సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు ర్యాలీ



**కోరుట్ల, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** కొరుట్ల పట్టణంలో బుధవారం సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగబోయే సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటుకై తలపెట్టిన ర్యాలీలో హిందూవులు,సనాతన ధర్మ పరిరక్షకులు అందరూ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని హైందవ సాంప్రదాయాలు హిందూ దేవాలయాలను కాపాడడానికి సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సనాతన హైందవ ధర్మం పాటించడం ప్రతి హిందువు విద్యుక్త ధర్మంమని అందుకే చేయి చేయి కలుపుదాం తరాల ద్యాన్ని తరుముదాం అని నినదించారు. వెయ్యి ఏండ్ల అన్యక్రాంతానికి ఎన్నో అణచివేతలు ఎదుర్కొన్న మన సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన కర్తవ్యం మన అందరి పైన ఉందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సద్గురు మహాదేవ్ స్వామిజీ,విశోఖ తీర్థ స్వామిజీ, జగదీశ్వరానంద గిరీ స్వామిజీ, పాల్గొంటారని హిందూ ధర్మ పరిరక్షణ కోసం ర్యాలీలో హిందువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మలబార్ గోల్డ్ లో బతుకమ్మ సంబరాలు



**హబ్సిగూడ, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షో రూంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్సు షో రూంలో దసరా మహెూత్సవ సందర్భంగా బంగారు వజ్రాల ఆభరణాలు పైన ప్రత్యేక ఆఫర్లు అందజేస్తున్నారు. దసరా సందర్భంగా మలబార్ గోల్డ్ డైమండ్స్ హబ్సిగూడ షోరూమ్‌లో 4 అక్టోబర్ నుండి 13 అక్టోబర్, 2024 వరకు నెక్లెస్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు.

## డాక్టర్ జయప్రసాద్ కు పరామర్శించిన ఎమ్మెల్యే



**తాండూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ఎం.ఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ జయప్రసాద్ తండ్రి ఎం.పరంధాములు రెండు రోజుల క్రితం మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి తాండూరు పట్టణ కేంద్రంలోని సీనియర్ డాక్టర్ జయప్రసాద్ ఇంటికి సందర్శించి డాక్టర్ జయప్రసాద్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎం.పరంధాములు (రిటైర్డ్ అకౌంటెంట్ అధికారి ఆర్ అండ్ బి సంగారెడ్డి) సామాజిక సేవలో పాల్గొనేవారని, తాండూరు మల్లారెడ్డిపల్లి సాయిబాబా మందిరం అధ్యక్షులుగా ఉండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే వారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, కరణం పురుషోత్తం రావు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భూ యజమాన్య పత్రాలను పరిశీలించిన ఆర్డీవో

### రెండవరోజు కొనసాగిన ఆర్ ఆర్ ఆర్ అవార్డు ఎంక్వైరీ



**తూప్రాన్, అక్టోబర్ 10 (నిఘా న్యూస్):** తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో నేడు ఇస్లాంపూర్, దాతర్ పల్లి, నాగులపల్లి, వట్టూరు రైతులు హాజరైనారు. 36.04 హెక్టర్లకు రెండవ విడుత అవార్డు ఎంక్వైరీ హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రెండవ విడతలో 36.04 హెక్టర్ లకు ఇటీవలే నోటిఫికేషన్ డిక్లరేషన్ ప్రకటన జారీ చేయబడినదనీ ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలియజేశారు. ఈ భూములకు సంబంధించి రైతుల యాజమాన్య వివరాలను పరిశీలించే నిమిత్తం వరుసగా రెండవ రోజు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఇస్లాంపూర్, దాతర్ పల్లి, నాగులపల్లి, వట్టూరు గ్రామాలలో భూమిని కోల్పోతున్న రైతులతో సమావేశమై వారికి భూసేకరణ వివరాలు తెలిపి, యాజమాన్య హక్కులను పరిశీలించారు. తెలంగాణ ముఖ్యమంత్రి దిన పత్రికలలో ప్రకటించినట్లుగా బహిరంగ మార్కెట్ ధరను నష్ట పరిహారంగా చెల్లించాలని వారు ఆర్డీవోను కోరారు. ప్రభుత్వం సానుకూలంగా రైతుల విజ్ఞప్తిని పరిశీలిస్తున్న విషయాన్ని ఆర్డీవో తెలిపారు. ప్రభుత్వానికి గత భూసేకరణ లాగానే ఇప్పుడు సహకరిస్తామని రైతులు హామీ ఇచ్చారు.

## ఎంపీ రఘునందన్ రావుకు స్వాముల ఆహ్వానం



**తూప్రాన్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో గత 26 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా దసరా ఉత్సవాల్లో అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని తూప్రాన్ చెందిన దుర్గా భవాని సేవా సమితి సభ్యులు మెదక్ ఎంపీ. మాధవనేని రఘునందన్ రావును కలిసి ఘనంగా సన్మానించి ఆహ్వాన పత్రికను అందించారు. ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించి ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంటాయపాలెం వేణుగోపాల్, బిజేవైఎం. అధ్యక్షులు చిన్నలింగ్ కార్తీక్ గౌడ్, రాసముల్ల వెంకటేష్, సంతులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పూజలు నిర్వహించిన రాగిడి




**రామంతాపూర్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతపూర్ డివిజన్లో బోసాని పవన్ కుమార్ ఆహ్వానం మేరకు దుర్గామాత మండపాన్ని సందర్శించిన మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి దయతో ప్రజలకు శుభం కలగాలని, ప్రతి ఒక్కరికీ అన్ని విధాలా మంచి జరగాలని ప్రార్థించారు. అమ్మవారి కరుణతో ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్న అన్ని అరిష్టాలు తొలగిపోయి శాంతి, సౌభాగ్యం కలగాలని కోరుకున్నారు.

# ఈనెల 12 నుండి కోట మైసమ్మ జాతర

- జాతరకు ముస్తాబవుతున్న ఆలయం
- ఆలయ ట్రస్ట్ చైర్మన్ డా.పర్సా పట్టాభి రామరావు





**కారేపల్లి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి పంచాయితీలో గల కోటమైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్స వాల సందర్భంగా కోటమైసమ్మ జాతర ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాల్లో రెండవ అతిపెద్ద జాతరగా చెప్పుకునే ఈ జాతర ఈనెల అక్టోబర్12 నుండి ప్రారంభమై ఐదు రోజుల పాటు భక్తులను కనువిందు చేయనుంది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కోటమైసమ్మ అమ్మవారి జాతర ఈనెల 12వ తేదీ విజయదశమి నాడు ప్రారంభమై ఐదు రోజుల పాటు వైభవంగా జరుగుతుంది. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటికీటలాడుతుంది. అయితే ఆలయ కమిటీ వారు ఐదు రోజులకు సంబంధించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా చేపడుతున్నారు. ఇతర జిల్లాల సమీప గ్రామాల నుండి ఈ జాతరకు లక్షల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని తన తమ మొక్కులను తీర్చుకుంటారు. వాహన పూజలకు ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు. జాతరకు పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నపెద్దలకు ప్రత్యేక వినోద వాతావరణం నెలకొంటుంది. జాతరకు వచ్చే ప్రజలకు వినోద కార్యక్రమాలు అందించే క్రమంలో రంగుల రాట్నాలు. ఇరత వినోద యంత్రాలు కోలంబస్, సలంబర్, మినీ ట్రైన్, బ్రేక్ డాన్స్, కో అంటో వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునే వి ధంగా ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన పలు దేవతా మూర్తుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయ స్వామి, మహేశ్వరుడు, వినాయక స్వామి, సరస్వతి అమ్మవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఏర్పాట్లు పనులు పూర్తికావస్తున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా. తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్ల ఏర్పాటు జరిగాయి. అదే విధంగా విద్యుత్, నీరు, ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖ వారు కల్పిస్తున్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ అధ్వర్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఉప్పల్ ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు





**ఉప్పల్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** నిత్యం రోగులకు చికిత్స చేస్తూ మందులతో కుస్తీపడే వైద్య సిబ్బంది సరదాగా బతుకమ్మ ఆడారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మంగళవారం సాయంత్రం వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ స్వామి పాల్గొన్నారు. పాల్గొని బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగని, తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని, ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా దేశాలు ఉన్న ఆశ్వీయుజ మాసంలో బతుకమ్మ పండుగను నిర్వహించడం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సౌశీల్యా రాణి, సిబ్బంది భోగ ప్రకాష్, సోమేశ్వర్ గౌడ్, నాగేష్ ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల బలోపేతమే పాలం పిలుస్తుంది లక్ష్యం



### మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్

**మర్రిపాడు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** సాగులో సాంకేతిక మెళకువలు నేర్పి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయటమె "పొలం పిలుస్తుంది" కార్యక్రమ లక్ష్యం"అని మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ రైతులకు వివరించారు. మంగళవారం మర్రిపాడు మండలంలోని డి.సి.పల్లి, నందవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమ నిర్వహణలో మండల వ్యవసాయ అధికారి ఎస్. రామ్మోహన్ రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు రైతులకు కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. డి.సి. పల్లిలో నిమ్మ పంటను నందవరం గ్రామంలో సాగులో ఉన్నకంది పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన మరింత అవగాహన, నైపుణ్యము, కొత్త పద్ధతులను వారి అక్షరాస్యత స్థాయిలకు అనుగుణంగా సులభంగా అర్థమయ్యే రీతిలో అందజేస్తూ, పంట ఉత్పత్తిలో అత్యాధునిక సాంకేతికతలు వ్యాప్తి చేయడం ద్వారా, సాగు వ్యయాన్ని తగ్గించడం, మెరుగైన సాగు పద్ధతులను అవలంబించడం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతుల ఆదాయ స్థాయిలను పెంచడమే లక్ష్యంగా మండల పరిధిలోని గ్రామాలలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ఎన్.శ్వేత, సెరికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఏఈఓ వెంకటేశ్వర్లు, వీఏఏలు సుష్మ, కృష్ణవేణి, వెటర్నరీ అసిస్టెంట్లు, బాలాజీ, శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబర్పేటలో... మహిళా పోలీసుల బతుకమ్మ సంబరాలు



- మహిళా పోలీసులకు దసరా కానుకగా విశ్రాంతి గదులు
- వేడుకలను ప్రారంభించిన కమిషనర్ సుదీర్ బాబు

**మల్కాజిగిరి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ వేడుకలు జరుపుకోవడానికి మా తోడ్పాటు ఉంటుదని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. కమిషనరేట్ పరిధి ఆంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళా పోలీసులకు దసరా కానుకగా ఆంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో ప్రత్యేక విశ్రాంతి గదుల ఏర్పాటు. బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగను ప్రతి మహిళ ఎంతో ఘనంగా, ఇష్టంగా నిర్వహిస్తారని తెలుగు రాష్ట్రాల్లో దసరా, బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని పేర్కొన్నారు. మహిళా పోలీసులు తమ సంప్రదాయాలను పండుగలను ప్రతి ఏటా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకునేలా తమవంతు సహకారం అందిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. మహిళా పోలీసులకు చక్కటి పని వాతావరణాన్ని కల్పించడం మాత్రమే కాక వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. వారి కోసం చక్కటి వసతులతో ప్రత్యేకంగా విశ్రాంతి గదులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అందుకోసం దసరా కానుకగా రాచకొండ సంక్షేమనిధి నుండి పదిహేడు లక్షల పదిహేడు వేల ఐదువందల రూపాయలను మంజూరు చేశారు. భువనగిరి సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ సిబ్బందికి క్యాంటీన్ ఏర్పాటు కోసం 75 వేల రూపాయలను మంజూరు చేశారు. నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణ పనిలో అవిశ్రాంతంగా కృషి చేసే మహిళా పోలీసులకు తాము ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అంబర్పేటలో ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. ఈ వేడుకలలో డిసిపి పద్మజ డిసిపి ప్రవీణ్ కుమార్, డిసిపి సునీత రెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిర, డిసిపి మురళీధర్, డిసిపి రమణా రెడ్డి, అడిషనల్ డిసిపిలు శ్యామ్ సుందర్, వెంకట్ రెడ్డి పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డి ఇతర అధికారులు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నల్లకుంట డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన అమ్మవారి మండపాల్లో కార్పొరేటర్ వై. అమృత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కొత్తపేటలో నిర్వహించిన అమ్మవారి జాగరణ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు.

*-నల్లకుంట, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):*

## డీఎస్సీలో సత్తా చాటిన చామంతి

### ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో మొదటి ర్యాంక్



**ముస్తాబాద్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** డీఎస్సి ఫలితాల్లో జిల్లాలోనే చింతల చామంతి మొదటి ర్యాంక్ సాధించి తన సత్తా చాటింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్ది గ్రామానికి చెందిన చామంతి ఇటీవల వెలువడిన డీఎస్సి ఫలితాల్లో తన సత్తా చాటింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ (పీ. ఈ)విభాగంలో 56.5 మార్కులు సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది.జిల్లాలో ఉన్న ఒకటే పోస్టుకు 134 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా,ఉన్న ఒక్క పోస్టును చామంతి మొదటి ప్రయత్నంలోనే ఈ ఘనత సాధించింది. జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించడం పట్ల చామంతితో పాటు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చామంతి మాట్లాడుతూ తెర్లుమద్ది గ్రామానికి చెందిన చింతల మహేష్ తో 2021సం.లో మా వివాహం జరిగిందని పేర్కొన్నారు.చదువు విషయం భర్తతో చెప్పగా వారు ఎంతో ప్రోత్సాహం అందించారని వెల్లడించారు.వారి సహకారంతోనే చదువుపై మక్కువతో పట్టు వదలకుండా ఇంట్లోనే ఆన్లైన్ క్లాస్ లు వింటూ ఓ వైపు కుటుంబ బాధ్యతలు వారి పాపను చూసుకుంటూ మరో వైపు చదువును నిర్లక్ష్యం చేయకుండా మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## అర్జీదారుల పట్ల.. జిల్లా కలెక్టర్ స్పందన అభినందనీయం



**కడప, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా (పిజిఆర్ఎస్) అందిన వినతులు, ఫిర్యాదుల పట్ల జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తక్షణ స్పందనపై అర్జీదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన గ్రీవిన్స్ సెల్ కార్యక్రమంలో దేవుని కడపకు చెందిన లక్ష్మీ నరసింహ అనే దివ్యంగ బాలుడు వికలాంగ పెన్షన్ పథకంతో పాటు, కుత్రిమ అవయవం, మూడు చక్రాల మోటారు సైకిల్ ఉచితంగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఆ బాలుడి పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తక్షణమే స్పందించారు. త్వరలో ప్రారంభం కానున్న కొత్త పెన్షన్ పథకంలో వర్తింపజేస్తామని తెలిపారు. అలాగే సంబందిత సంస్థ ప్రతినిధులతో మాట్లాడి కుత్రిమ అవయవాలను కుడా అందేలా చూస్తామన్నారు. అయితే త్రీవీలర్ మోటార్ సైకిల్ కొనుగోలుకు మిగతా 50 శాతం స్వంత డబ్బులు ఖర్చు వెచ్చిస్తే మిగతా 50 శాతం మొత్తాన్ని తాము భరిస్తామని జిల్లా కలెక్టర్ హామీఇచ్చారు. దీంతో ఆ బాలుడి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అనేక సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకు వెళుతోందని అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరడంలో జిల్లా యంత్రాంగం పారదర్శకంగా నిబద్ధతతో పని చేస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కాగా అర్జీదారుల పట్ల జిల్లా కలెక్టర్ చూపుతున్న మానవత్వం, ప్రత్యేక చొరవ, తక్షణ స్పందనపై అటు ప్రజలు, ఇటు అధికారులు ప్రసంసిస్తున్నారు.

## పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా రవికాంత్



**తాండూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో కొనసాగుతున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి బషీరాబాద్ మండల పరిధిలోని రెడ్డి ఘనపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రవికాంత్ కు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ప్రకటించారు. వీరితోపాటు రాష్ట్ర కార్యవర్గంలోకి ఉపాధ్యాయులు సాజిదా బేగం, బి.నాగరాజు, జోషి విజయ్ కుమార్, ఈశ్వర్ గౌడ్, వీరేశం, విజయకుమార్, శ్రీనివాస్ గౌడ్, అయూబ్ పాషా, భీమ్ రెడ్డి లను స్థానం కల్పించారు. ఉపాధ్యాయులు రవికాంత్ మూడు పర్యాయాలు పిఆర్టియు సంఘం బషీరాబాద్ మండల అధ్యక్షులుగా, రెండుసార్లు మండల గౌరవ అధ్యక్షులుగా సేవలు అందించడంతో, వారి సేవలను దృష్టిలో ఉంచుకుని ఉన్నత పదవిని అప్పగించారు. దీంతో మండల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రవికాంత్ మాట్లాడుతూ ఇకనుండి ఇంకా బాధ్యతలు పెరిగాయని, ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని వెల్లడించారు.

## శ్రీ కృష్ణాలయంలో పరశురామావతారం




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** శివాలయం వీధిలోని కృష్ణాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం పరశురామ అలంకారం నిర్వహించారు. ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరశురామ అలంకారాన్ని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సంగారెడ్డిలో.. టీఎన్జీవోల బతుకమ్మ సంబరాలు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రజల ఆత్మను ప్రతిబింబించే విధంగా జరిపే పండుగ బతుకమ్మ పండుగ అని అదనపు కలక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా అదనపు కలక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మను ప్రతిబింబించే ముఖ్యమైన ఉత్సవం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి పద్మాజా రాణి అధ్యక్షుడు జావేద్ అలీ,, సంఘం సెక్రటరీ రవి, టీఎన్జీవో సభ్యులు కలెక్టరేట్ ఉద్యోగులు జిల్లాఅసోసియేట్ అధ్యక్షులు శ్రీకాంత్ వెంకట రెడ్డి కోశాధికారి శ్రీనివాస్ గౌస్ ఆస్మి సుధా మణి సుధారాణి శ్రీవాణి పట్టణ శాఖ అధ్యక్షులు శివరాజ్ కార్యదర్శి యాదవ రెడ్డి వివిధ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డుతో సంక్షేమ పథకాల అమలు

### జల్లేపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**తిరుమలాయపాలెం, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని మంత్రి పొంగులేటి అన్నారు. మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి జల్లేపల్లి గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు రూ. 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జల్లేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ సొంత భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందించేందుకు సర్వే జరుగుతుందని అన్నారు.కుటుంబ కార్డు ద్వారా రేషన్ కార్డు,ఆరోగ్య శ్రీ, పెన్షన్,రుణమాఫీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.గ్రామంలో అవసరమైన సిసి రోడ్లను చేపట్టి సంవత్సరం లోపు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు భయపడాల్సిన అవసరం లేదని,త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది పనితీరు మెరుగుపడకుంటే చర్యలు తప్పవు



### జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** సిబ్బంది పనితీరు మెరుగుపడకుంటే చర్యలు తప్పవని ఉమ్మడి వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ తెలిపారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరు విద్యుత్ డివిజన్ పరిదిలోని ప్రొద్దుటూరు, రాజుపాలెం, జమ్మలమడుగు, మైలవరం, ముద్దనూరు, పెద్దముడియం, కొండాపురం, ఎర్రగుంట్ల, వీరపునాయన పల్లి, కమలాపురం మండలాల క్షేత్రస్థాయి 7 అధికారులతో ప్రొద్దుటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహ విద్యుత్ బిల్లులు తగ్గించుటకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహములకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకొనుటకు ఒక కిలో వాట్ సామర్థ్యంకు 30 వేల రూపాయలు, రెండు కిలో వాట్స్ సామర్థ్యం కు 60 వేల రూపాయలు మూడు కిలో వాట్స్ సామర్థ్యం కు 78 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తుందని అంతేకాక రాయితీ పోను మిగిలిన మొత్తం కు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు ఇస్తుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా విద్యుత్ వినియోగదారులను చైతన్య పరచాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులకు కేటాయించిన ప్రాంతాలలో నివాసం ఉంటే ఆశించిన మేర ఫలితాలు వస్తాయన్, అధికారులు, సిబ్బంది సంబంధిత ప్రాంతాలలో విధిగా అందుబాటులో ఉండాలని, ఆకస్మిక తనిఖీలు చేస్తానని, కేటాయించిన ప్రాంతాలలో నివాసం లేని వారి పై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. నెలవారి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. నిర్లక్ష్య ధోరణి వీడి లైన్ల వెంబడి తిరగండి తప్పులను గుర్తించండి మరమ్మత్తులు చేయాలని, లైన్లు మరియు ట్రాన్స్ఫార్మర్లకు అడ్డు వచ్చిన కొమ్మలను కత్తిరించుకుని అంతరాయం లేని నాణ్యమైన నిరంతరం విద్యుత్ ప్రజలకు అందించాలని తెలియజేశారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని, లక్ష్యాలను నిర్ణశించుకుని పని చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని వివరించారు. పనితీరు మెరుగుపడకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈ లు, జేఈ లు అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



**మేడిపల్లి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ హాజరై అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అలాగే దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఎంసీ కార్పొరేటర్ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ డైరెక్టర్లు జంగా చారి, ఎర్ర ఐలేష్ యాదవ్, పవన్ గౌడ్, నాగరాజు, మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, మోహన్, మణిరాం నాయక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో 25 వ డివిజన్ కార్పొరేటర్ దొంతరి హరిశంకర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, 25వ డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

*-మేడిపల్లి, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):*

## మున్సిపల్ గెజిట్ ప్రకారమే ధరలు వసూలు చేయాలి




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ నిర్వాహకులు మున్సిపల్ గెజిట్ ప్రకారమే ధరలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఈ విషయమై కమిషనర్ మల్లికార్జునకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎగ్జిబిషన్ లో మున్సిపల్ గెజిట్ ప్రకారం కాకుండా అధిక రేట్లతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. గెజిట్ లో పేర్కొన్న రేట్లను ఎగ్జిబిషన్ లో డిస్ ప్లే చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో మున్సిపాలిటీకి బకాయి పడిన ఎగ్జిబిషన్ గుత్తేదారుల నుంచి ఆర్ ఆర్ యాక్టు ప్రకారం వసూలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి తరపున అందుకు సహకరిస్తామని స్పష్టం చేశారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు అధిక ధరలకు విక్రయాలు త్వరగా ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సాయిబాబా ఆలయంలో వారాహి దేవి అలంకరణ



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** పట్టణంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం 6వ రోజు స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో చాముండేశ్వరి అమ్మవారికి నిర్వహిస్తున్న అలంకారాలలో వారాహి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి పూజలు హోమాలు నిర్వహించారు. సాయంత్రం వారాహి దేవి అలంకరణ నిర్వహించగా, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కోటి రూపాయలతో.. లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



**పెబ్బేరు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి భారీ నగదుతో అలంకరణ చేశారు. అమ్మవారి అలంకరణకు ఉపయోగించిన మొత్తం కరెన్సీ విలువ కోటి 11 లక్షల 11వేల 111రూపాయ లు. వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలోన వరాత్రులుఘనంగా జరుగుతు న్నాయి. మంగళవారం అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో రూ. 10, 20, 50, 100, 200, 500 నోట్లతో అలంకరించారు. దీంతో అమ్మవారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు మహా లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. కన్యకా పరమేశ్వరి ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఆలయ పూజారి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



**తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సీలింగ్ పంట పొలాలను, లంక భూములను ప్రభుత్వం నిరుపేద ప్రజలకు పంచి ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు డిమాండ్ చేశారు.**

*-జగ్గంపేట అక్టోబర్ 8 (నిఘా న్యూస్):*

# యువతను క్రీడల వైపు ప్రోత్సహించేలా ప్రణాళికలు

- సీఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్






**సిరిసిల్ల, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** యువతకు క్రీడలపై ఆసక్తి, నైపుణ్యం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. యువతను ప్రేరేపించి, క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి టార్చ్ రిలే రాలీని రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల మూడవ తేదీన హైదరాబాద్ లోని ఎల్ బి. స్టేడియంలో ప్రారంభించగా, జిల్లా కేంద్రానికి మంగళవారం చేరుకోగా, సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి జెండా ఊపి సీఎం కప్ టార్చ్ రాలీని ప్రారంభించారు. గాంధీ చౌక్ దాకా కొనసాగించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. యువత జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి, పతకాలు సాధించేలా శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఒలింపిక్స్ లో స్వర్ణం ఇతర పతకాలు సాధించేలా శిక్షణ ఇప్పించేందుకు హైదరాబాద్ గచ్చిబౌలిలో అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసి, దానికి శివసేన రెడ్డిని నియమించారని పేర్కొన్నారు. యువతకు క్రీడలపై ఆసక్తి, నైపుణ్యం పెంచేలా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఉత్తమ ప్రతిభ చూపే క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ -1 స్థాయి ఉద్యోగాలు ఇస్తున్నదని తెలిపారు. క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దారుడ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. యువత పెడదారి పట్టకుండా గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు. స్టేడియం పూర్తి చేస్తాం వేములవాడలో స్టేడియం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ముందుగా మండల కేంద్రాల్లో ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు నిధులు ఇచ్చానని గుర్తు చేశారు. రెండో దశలో గ్రామాల్లో, మూడో దశలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ.రాందాస్, యువతి యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలు కోసం ఏకవ్యక్తి న్యాయ కమిషన్

- రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు
- యుద్ధ ప్రాతిపదికన బిసి సామాజిక ఆర్థిక కులగణన
- పంజాబ్, తమిళనాడులో అధ్యయనం చేసిన అధికారుల బృందం
- హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి దామోదర్ రాజనరసింహా దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అమలుకై ఏకావ్యక్తి కమిషన్ ఏర్పాటు చెయ్యాలని మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కమిషన్ నియామకంలో అడ్వకేట్ జెనరల్ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ఉపసంఘము తీర్మానించింది. అంతే గాకుండా ఏకవ్యక్తి కమిషన్ చట్టపరంగా పటిష్టంగా ఉండడంతో పాటు కమిషన్ సిఫారసులను అమలులోకి తీసుకొస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ఉండేలా నియామకం జరిగేలా చూడాలని ఉపసంఘము ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రులు పొన్నం ప్రభాకర్,దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,లోకసభ సభ్యులు మల్లు రవి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించిన విషయం విదితమే.

ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ తెలంగాణా సచివాలయంలో నాలుగోసారీ మంత్రి వర్గ ఉప సంఘం సమావేశం అయ్యింది. మంత్రులు దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సితక్క లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి, అడ్వకేట్ జెనరల్ సుదర్శన్ రెడ్డి, బి.సి కమిషన్ చైర్మన్ నిరంజన్,లా సెక్రటరీ తిరుపతి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ యస్.సి అభివృద్ధి శాఖా ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్, ఐఏఎస్ అధికారులు బుర్రా వెంకటేశం, లోకేష్ కుమార్, దానకిశోర్, టి.కే.శ్రీదేవి తదితరులు ఈ సమావేశంలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ విషయంలో ఇప్పటికే అధికారుల బృందం తమిళ నాడు, పంజాబ్ రాష్ట్రాలలో పర్యటించి అధ్యయనం చేసిందన్నారు. 2011జనాభా లెక్కల ప్రాతిపదికన ఉపకులాల వర్గీకరణ ఉంటుందని అందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఉద్యగ నియామకలతో సహా నివేదికను రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై ప్రజాభిప్రాయ సేకరణకు గాను మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల వారీగా పర్యటించ నున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి సితక్క మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అధ్యయనాన్ని టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పూర్తి చెయ్యాలన్నారు. అదే విదంగా యుద్ధప్రాతిపదికన బిసిల సాంఘిక ఆర్థిక గణన చేపట్టాలని సూచించారు.



## మూసి వంతెనపై.. రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**వలిగొండ అక్టోబర్ 8(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మూసి వంతెన పై జరుగుతున్న మరో రోడ్డు మరమ్మత్తు పనులను మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేసే వారిపై కెమెరాల నిఘా

### సిసి కెమెరాను ప్రారంభించిన కార్పొరేటర్



**అంబర్‌పేట్, అక్టోబర్ 8(నిఘా న్యూస్):** బహిరంగ ప్రాంతాలు,రోడ్లపై చెత్త వేసే వారిపై జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పారిశుద్ధ్య విభాగం అధికారులు సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. తద్వారా బహిరంగ ప్రాంతాలు, రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి వారికి భారీ జరిమానాలు విధించనున్నారు. ఇదేవిధంగా బాగ్ అంబర్ పేట్ బురుజు గల్లీలోని ట్రాన్స్ ఫార్మర్ వద్ద చాలా రోజులు చెత్త వేస్తున్నారు. స్థానికులు ఎంత చెప్పినా వినడం లేదు. ఈ క్రమంలో అక్కడ సీసీ కెమెరాతో నిఘా ఏర్పాటు చేసి చెత్త వేసే వారిపై చర్యలు తీసుకునేందుకు జిహెచ్ఎంసి నిర్ణయించింది. స్థానికుడైన వెంకట సాయి కృష్ణ రెడ్డి (కిషు) సహకారంతో జిహెచ్ఎంసి అధికారులు ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఆధునాతన సీసీ కెమెరా, హెచ్చరిక స్పీకర్ ను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాను మంగళవారం బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, సానిటేషన్ సూపర్వైజర్ కాశ్పా రెడ్డి, హరినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధన సత్తమ్మ వారి బోనాల జాతర





**జగ్గంపేట, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** స్థానిక శెట్టి బల్జిపేటలోని రామ కోవెల వద్ద దేవీ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి మండపం నుండి జగ్గంపేట పొలాల్లో వేంచేసి ఉన్న ధన సత్తమ్మ ఆలయం వరకు మంగళవారం వందలాది మహిళలు, భవానీలు, భవాని నామస్మరణతో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ విజయదశమి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తులను అనుగ్రహించాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అమ్మదయ ఉంటే అన్నీ ఉంటాయని దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించామన్నారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వైభోగుల కొండబాబు యాదవ్, సిమ్మా ముత్యాలు, వాన శెట్టి గురయ్యా, పాలికి వీరబాబు, కొప్పు అర్జున్, సిమ్మ దుర్గాప్రసాద్, కాకినాడ శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ

### మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఈ పండుగను ఆడ బిడ్డలు సాంప్రదాయకంగా జరుపుకుంటున్నారు. అందులో బాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఒ శాఖల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళ వారం జరిగిన వేడుకల లో జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా, జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బతుకమ్మలను చాలా బాగా చేసారని, మహిళా సిబ్బందిని అభినందించారు. పండుగలను అందరు కలిసి ఆనందోత్సహాలతో జరుపుకోవాలని అన్నారు. కలెక్టరేట్ మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి జెసి, డిఆర్ఓ బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మలను అందంగా పేర్చి తెచ్చిన డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఒ శాఖల వారికి పెద్ద బాలశిక్ష పుస్తకాలను జెసి బహుకరించారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడారు.



### కబ్జాల పాలవుతున్న...

## నిర్వాసితులకు ఇవ్వాల్సిన వందల ఎకరాలు

**కళ్ళప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం**

**తరం మారుతున్నా అందని న్యాయం**

**గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి లిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు**



**జమ్మలమడుగు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** జమ్మలమడుగు నియోజకవర్గం, ముద్దనూరు మండలం, కొత్త చౌట్టిపల్లె, శెట్టివారిపల్లె తదితర గ్రామాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తో కూడిన సిపిఎం బృందం గండికోట రిజర్వాయర్ మునక ప్రాంత బాధిత ప్రజలను కలిశారు. వారి సమస్యలను తెలుసుకొని ముద్దనూరు ఆర్ అండ్ బి బంగ్లా నందు ప్రెస్ మీట్ నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం, ముద్దనూరు మండలలోని ముంపునకు గురైన 22 గ్రామాల నిర్వాసిత ప్రజలకు, పెండింగ్ లో ఉన్న ముంపు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. భూములు, ఇల్లు, పశువులు, దిబ్బలు, గడ్డి కళాలు, స్వగ్రామాలను సర్వస్వం త్యాగం చేశారని, కానీ 14 గ్రామాలకు మాత్రమే అంతంత మాత్రం పరిహారం ఇచ్చారని, 2013 ఆర్.ఆర్. ప్యాకేజీ ప్రకారం ఎకరాకు మూడు ఎకరాలు భూమి, వారి పాత ఇల్లుకు నిర్మాణాలకు స్థలం, రోడ్లు కరెంటు స్కూల్లో ఆసుపత్రులు వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ఇంటి నిర్మాణానికి 17 లక్షల ప్యాకేజీ ఇవ్వాల్సి ఉండగా ఏ ఒక్కరికి ఆర్.ఆర్. ప్యాకేజీ ప్రకారం 20 సంవత్సరాలుగా సుమారు 20 వేల మంది ప్రజలకు ఇప్పటివరకు ఇవ్వలేదని ఆరోపించారు. ఒక తరం కూడా మారుతోందని ఎద్దేవ చేశారు. స్థానికేతరులు మునక ప్రాంత ప్రజలకు ఇవ్వాల్సిన వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములను ప్రధాన అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, అధికారంలో ఉన్నప్పుడు వారి వారి అనుచరులు ఆ భూములను అక్రమంగా అనర్హులు వందల ఎకరాలు ఆక్రమించుకొని , పట్టాలు పొంది, అదుపులో పెట్టుకొని అనుభవిస్తున్నా అధికారులు కళ్ళు అప్పగిచ్చి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఎటువంటి చట్టబద్ధమైన చర్యలు తీసుకోకుండా ఉన్నారని ఎత్తిచూపారు. ఉన్నతాధికారుల అవినీతికి బొజ్జంగా ఈ రెండు మండలాలు మారిందన్నారు. అవన్నీ రద్దుచేసి అర్హులైన నిర్వాసితులకు చట్టబద్ధంగా ఆర్.ఆర్. ప్యాకేజీ ప్రకారం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న ప్యాకేజీని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున నిర్వాసిత ప్రజలతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం ప్రజా ఉద్యమాన్ని తీసుకొని వస్తుందని, కడప జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిరవధిక నిరాహార దీక్షలు నిర్వాసిత ప్రజలతో భూ సాధన కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన నిర్వాసితులను కదిలించి ప్రారంభిస్తుందని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, జీ.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, బి.దస్తగిరి రెడ్డి, జమ్మలమడుగు ప్రాంత సిపిఎం పార్టీ నాయకులు దాసు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్, సిఐటియు నాయకులు విజయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలి

### రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేన్‌ను కలసిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఉస్మాన్



**సంగారెడ్డి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మైనారిటీల సంక్షేమం రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ద్వారానే సాధ్యమని సదాశివపేట మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఉస్మాన్ పేర్కొన్నారు. బుదవారం రాష్ట వక్ఫ్ బోర్డు చెర్మేన్ సయ్యద్ అజ్మతుల్ల హూస్సేన్ కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వక్ఫ్ ఆస్తుల పరి రక్షణ ప్రశ్నర్థకంగా మారాయని తెలిపారు. భారత దేశం అన్ని వర్గాల ప్రజల సంరక్షణ ప్రభుత్వాల పైన ఉందని పేర్కొన్నారు.బిజెపి అధికారం అడ్డం పెట్టు కోని మతద్వేషాలను సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. భారత దేశం హిందు ముస్లిం కలసి మెలసి సోదర భావంతో జీవిస్తున్నారని తెలిపారు. వేల సంవత్సరాల క్రితం నుంచి వక్ఫ్ ఆస్తులు మైనారిటీ సోదరులకు కల్పించ బడినవేనన్నారు. నేడు రాజకీయ పార్టీల స్వార్థ పూరిత నిర్ణయాల వల్లే అలజడి సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలు తోడుగా నిలుస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా మైనార్టీలు కృషిచేయాలని తెలిపారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అదేశాల మేరకు సదాశివపేట దర్గా ఆస్తులు కాపాడాలని రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ కోరారు. కార్యక్రమంలో సదాశివపేట మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో సాగు నీటి సంఘాల ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, అక్టోబరు 8 (నిఘా న్యూస్):** సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. భారీ, మధ్య, చిన్న నీటి పారుదల ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు వచ్చే నెల నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని, అందుకు తగ్గ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. 100రోజుల ప్రణాళిక సమావేశంలో భాగంగా ప్రతి వారం జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ లో మంగళవారం సాయంత్రం ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలసి మాట్లాడారు. ప్రాజెక్టుల పరిధి ఆధారంగా ఓటర్ల జాబితాను సవరించాలని, ఆయకట్టు, డిస్ట్రిబ్యూటరీలు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. అన్ని శాఖలు కోర్టు కేసుల విషయమై తక్షణమే స్పందించాలని అన్నారు. నాలా దరఖాస్తులు పెండిగ్ పెట్టరాదని ఆర్డీవోలను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఈనెల 14నుంచి జరిగే పల్లె





పండుగ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించాలని సూచించారు. మన ఇల్లు మన గౌరవం హౌసింగ్ కార్యక్రమం ప్రగతిలో వెనుకబడిన వారు పని తీరు మెరుగు పరచుకోవాలని హెచ్చరించారు. మూడు మలేరియా కేసులు నమోదైన ఎచ్చెర్ల మండలంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి కేసులు పెరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో అప్పారావు, శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు కే సాయి ప్రత్యూష, ఎం కృష్ణమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి, డిఎంహెచ్వో బి.మీనాక్షి, నీటిపారుదల శాఖ ఎస్ఈ పి. సుధాకర్, బీసీ కార్పొరేషన్ ఈడీ గెడ్డెమ్మ సహా పలువురు అధికారులు హాజరయ్యారు.

## నా భద్రత కంటే క్షతగాత్రుని ప్రాణాలు ముఖ్యం

### కరుణగిరిలో రోడ్డు ప్రమాదం

### కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన మంత్రి



**ఖమ్మం, అక్టోబర్ 8(నిఘా న్యూస్):** అరె.బాబు ఏమైంది దెబ్బలు బాగా తగిలినట్టు ఉన్నాయి ఏం కాదులే నేనున్నా(రోదిస్తున్న క్షతగాత్రునితో) ముందు అతన్ని కారు ఎక్కించండి ఎవరమ్మా అక్కడ (పోలీసు సిబ్బందిని) త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లండి. ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆ కారుకు పోలీస్ ఎస్కార్ట్‌ను పంపండని మంత్రి పొంగులేటి అన్నారు. ఇది గమనించిన స్థానికులు మానవత్వానికి మారుపేరు పొంగులేటి శీనన్న అంటూ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే తిరుమలాయపాలెం మండల పర్యటనను ముగించుకుని మంగళ వారం సాయంత్రం ఖమ్మంలోని తన క్యాంపు ఆఫీసుకు మంత్రి పొంగులేటి వస్తున్న సమయంలో కరుణగిరి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దీనిని గమనించిన మంత్రి తన కాన్వాయ్‌ను ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి రామర్శించారు. వెంటనే రక్తపుమరకలతో ఉన్న అతనిని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని ట్రాఫిక్ సీఐ సాంబశివరావును ఆదేశించడమే కాకుండా తన కోసం వచ్చిన ఎస్కార్ట్ వాహనాన్ని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా బాధితుని వెంట పంపమని సూచించారు. వెంటనే సీఐ తన సిబ్బంది ద్వారా బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

### జగన్ సీఎం అవ్వగానే

## పారిపోయిన వ్యక్తి ఎవరు..!

- ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదు
- ప్రజల గౌరవాన్ని కాపాడే బాధ్యత ఎమ్మెల్యే కు లేదా
- ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి



**జమ్మలమడుగు, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** ప్రజల గౌరవాన్ని కాపాడే బాధ్యత ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి లేదా అని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన జమ్మలమడుగులో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడిన మాటలకూ తాను ఎక్కువగానే మాట్లాడగలనని, కానీ సంస్కారం అడ్డు వస్తోందన్నారు. భయపెట్టి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి లోపల అంతా ఫ్యాక్షన్ బుద్ధి అని విమర్శించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యేగా ఇలాంటి వ్యక్తిని ఎన్నుకున్నారా అని ప్రజలు బాధపడుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తాటాకు చప్పుళ్ళకు భయపడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. వైఎస్సార్ కుటుంబం పుణ్యం మీద గెలిచిన వ్యక్తి అనే విషయం ఆది గుర్తుంచుకోవాలని సూచించారు. దొడ్డిదారిన టిడిపి పార్టీలోకి చేరిన వ్యక్తి ఆది అన్నారు. జగన్మోహన్ రెడ్డి సియం అవ్వగానే ఎక్కడ పారిపోయావో తెలియదా, రాష్ట్రం విడిచిపెట్టి పోయావని దుయ్యబట్టారు. చేతకానీ రాజకీయాలు చేసే వ్యక్తి ఆదినారాయణ రెడ్డి అన్నారు. బ్యాటింగ్ చేసిన భూపేష్ రెడ్డి పక్కకి పోయి, ఆదినారాయణ రెడ్డి దొడ్డిదారిన వచ్చాడన్నారు. ఆది స్వార్థం కోసం ఎవరినైనా బలి చేస్తావా అని ప్రశ్నించారు. జమ్మలమడుగులో ఫ్యాక్షన్ వద్దని కోరుతున్నానని, తాను ఎప్పుడు ఫ్యాక్షన్ ను ఎంకరేజ్ చేయలేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే వరకు తనను లెక్క చేయనని వివరించారు. ప్రజల పక్షాన ధైర్యంగా ప్రశ్నిస్తానని, ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఇష్టానుసారంగా మాట్లాడితే మాత్రం ఎక్కడ తగ్గేదే ఉండదని తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com